ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 35
సంచిక : 36
పేజీలు : 3
బుధవారం, సెప్టెంబర్ 17, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పోక్సో కోర్టు సంచలన తీర్పు..
### -60 ఏళ్ల వృద్ధుడికి 24 ఏళ్ల శిక్ష



**టీ మీడియా, సెప్టెంబర్ 16,నల్లగొండ:** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది.2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వృద్ధుడు, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు

మిగతా 2లో




### కమ్యూనిస్టుల బలోపేతంతోనే
# సమాజాభివృద్ధి
### -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 16,కోదాడ :**
బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల పక్షాన ప్రతిపక్షంగా నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చట్టసభల వెలుపల ఉద్యమాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులు బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ, దివంగత సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టాలకు, నష్టాలకు ఓర్చి ఎన్ని అడ్డంకులు వచ్చినా పేద ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా వారసులేనన్నారు. వామపక్ష పార్టీలతో తనకు మూడు దశాబ్దాల అవ్యాజనుబంధం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచి అంచలంచెలుగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన ఆదర్శప్రాయుడు సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన కొనియాడారు.ఆయనతో తనకు వ్యక్తిగత అనుబంధం కూడా ఉందని నల్లగొండ జిల్లా సమస్యలతో పాటు దేశ సమస్యలను పార్లమెంట్ సమావేశాల్లో వాడిగా వేడిగా వినిపించిన చరిత్ర సురవరంకు ఉందన్నారు. తన జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరించిన నికార్సైన నేత అన్నారు. రూ.1,800 కోట్లతో ఆయన కలలుగన్న డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తానని భరోసా ఇచ్చారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి తాను, తన సతీమణి పద్మావతి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచి జాతీయస్థాయికి ఎదిగిన నిబద్ధత కలిగిన నేత సురవరం అన్నారు. బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సిపిఐ నాయకులు గన్న చంద్రశేఖర్, బొమ్మగాని ప్రభాకర్, మేకల శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు పాల్గొన్నారు.

### తుది దశకు ఖమ్మం-దేవరపల్లి
# గ్రీన్‌ఫీల్డ్ రహదారి
### -పూర్తి అయితే 125 కి.మీ దూరం తగ్గనుంది



**టి మీడియా, సెప్టెంబర్ 16,ఖమ్మం :** ఖమ్మం – దేవరపల్లి నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇది పూర్తయితే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య సుమారు 125 కి.మీ దూరం తగ్గనుంది. డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. మొదట్లో ఆగస్టు నాటికి పూర్తి చేయాలని అనుకున్న ఏలూరు – తూర్పు గోదావరి జిల్లా మధ్య కొంత భూమికి సంబంధించి వివాదం న్యాయం స్థానం పరిధిలో ఉండటం వల్ల పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం వివాదం పరిష్కారం కావడంతో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

**అయిదు ప్యాకేజీలుగా గ్రీన్‌ఫీల్డ్**

హైవే నిర్మాణం అయిదు ప్యాకేజీలుగా విభజించి చేపట్టారు. నేషనల్ హైవే 365 బీజీ కింద నిర్మితమవుతున్న ఈ రహదారి ఖమ్మంలో మొదలై జిల్లాలోని దేవరపల్లిలో ముగుస్తుంది. వీటి మధ్య 162 కి.మీ మేర రోడ్డు నిర్మిస్తున్నారు. దేవరపల్లి మధ్య 8 టోల్ ప్లాజాలు, 51 చిన్న, 9 పెద్ద వంతెనలు నిర్మించారు. ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం రేచర్ల, జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం, తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో మాత్రమే గ్రీన్‌ఫీల్డ్ హైవే పైకి ప్రయాణికులు చేరుకునే అవకాశం ఉంది.ఈ రోడ్డు పూర్తయితే సుమారు 125 కి.మీ.దూరం తగ్గినట్టే : సుమారు రూ.4,609 కోట్లతో నాలుగు వరుసల రహదారి నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే విజయవాడ మీదుగా 676 కి.మీ 12 గంటలు ప్రయాణించాలి. ఈ రోడ్డు పూర్తయితే సుమారు 125 కి.మీ.దూరం తగ్గుతుంది.

**జిల్లాలో ఇలా**

తూర్పు గోదావరి జిల్లాలో దేవరపల్లి మీదుగా ఇప్పటికే 16, 516డి నంబరు జాతీయ రహదారులున్నాయి. మూడోది గ్రీన్‌ఫీల్డ్ హైవే 365 బీజీ సైతం ఇక్కడే ముగుస్తుంది. విశాఖపట్నం నుంచి వస్తున్న వారికి ముందుగా దేవరపల్లి దగ్గర గ్రీన్‌ఫీల్డ్ హైవే పైకి చేరుకోవాలి. ఇందుకు 16వ నంబరు జాతీయ రహదారిలో భారీ స్థాయిలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి మూడు మీటర్ల దూరంలో పెద్ద టోల్ ప్లాజా ఏర్పాటు చేయడం జరిగింది. దేవరపల్లి మండలం యాదవోలు శివారులో కొంత మేర పనులు చివరి దశలో ఉన్నాయి. అవి పూర్తి అయితే తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రోడ్డు నిర్మాణం పూర్తి అవుతుందని హైవే అధికారులు చెబుతున్నారు.

**శ్రీకాకుళం జిల్లాలో 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్**

మరోవైపు తీరప్రాంత అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా సంతబొమ్మాళి మండలం భావనపాడు పోర్టు నుంచి విశాఖపట్నం వరకు 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. రవాణాను, పర్యావరణ స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు ఇది ఉపయోగపడుతుంది. కొత్త నగరాలను కలుపుతూనే

మిగతా 3లో

### సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో
# పని చేయని సీసీ టీవీ కెమెరాలు

**రోడ్డు ప్రమాదంలో గని కార్మికుడికి గాయాలు**

**టీ మీడియా, సెప్టెంబర్ 16,రామవరం :** రోడ్డు దాటుతున్న క్రమంలో వెనుక నుండి వచ్చి ఆటో ఢీకొట్టడంతో కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా ప్రగతి వనం వద్ద జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పివికె 5 ఇంక్లైన్ లో పనిచేస్తున్న కార్మికుడు దాసరి శ్రీనివాస్ మొదటి షిఫ్ట్ ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో రుద్రంపూర్ ప్రగతి వనం వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నుండి బయటికి వస్తున్న క్రమంలో( విజయవాడ–జగదల్పూర్ జాతీయ రహదారి) పై నుండి వస్తున్న ఆటో ఒక్కసారిగా శ్రీనివాస్ భుజాన్ని ఢీకొనడంతో శ్రీనివాస్ అదుపుతప్పి ఎదురుగా వచ్చిన వాహనాన్ని ఢీకొని కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతడిని సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి కుడి భుజం ఫ్రాక్చర్ అవడంతో పాటు మూడు పక్కటెముకలు విరిగినట్లు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకుని వెంటనే ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎస్కే హ్యూమాయన్, పీవీకే 5 ఇంక్లైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, సంక్షేమ అధికారి షకీల్ ఆస్పత్రికి వెళ్లి దాసరి శ్రీనివాస్‌ను పరామర్శించారు. తలకు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు.

**వరస ప్రమాదాలు.**


పీవీకే 5 ఇంక్లైన్, సివిల్ ఆఫీస్, ఎస్ అండ్ పిసి సిబ్బంది నిత్యం విధులకు వెళ్లి రావాలంటే జాతీయ రహదారి నుండి ప్రగతి వనం వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నుండి





వెళ్లాల్సి వస్తుంది. ఇక్కడ విజయవాడ నుండి కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలు అతివేగంగా వస్తూ ఉంటాయి. గతంలో ఇక్కడ అనేక ప్రమాదాలు జరిగాయి. ఇటీవల పీవీకే 5 ఇంక్లైన్ చెందిన ఒక ఉద్యోగిని వెనుక నుండి కారు

మిగతా 3లో



# అనుమతులు సమయంలోగా ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ**

**టీ మీడియా, సెప్టెంబర్ 16,ఖమ్మం:** జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్డీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**టీ మీడియా, సెప్టెంబర్ 16, పినపాక ప్రతినిధి:** నేడు ( బుధవారం) 33కేవీ ఏడూళ్ళ బయ్యారం ఫీడర్ లో రెండవ 33కేవీ లైన్ పని జరుగుతున్నందున , 33కేవీ పవర్ సప్లై ఎ కె మల్లారం నుండి తీసుకోవడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏ ఈ . జి వేణుగోపాల్ తెలిపారు.అందుకని పినపాక మరియు కరకగూడెం మండలాల పరిధిలో గల అన్ని ఏరియాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకుత్రీ ఫేజ్ కరెంటు సరఫరా ఉండదన్నారు. సింగిల్ ఫేజ్ కరెంటు మాత్రమే ఉంటుందని, త్రీ ఫేజ్విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించ గలరని కోరారు.

## కామేపల్లిలో పోషన్ భీ, పడై భీపై శిక్షణ

**టీ మీడియా సెప్టెంబర్ 16 కామేపల్లి :** మండల కేంద్రంమైన లోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం, నాడు ఐసిడిఎస్ సిడిపిఓ దయామని ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు పోషన్ బి ,పడాయిబి అనే పధకం పై శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ శిక్షణ మూడు రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. అంగన్వాడి టీచర్లకు కార్యక్రమం వివరాలను తెలియజేశారు. బాల్య సంరక్షణ, విద్యపై, అంగన్వాడీ వ్యవస్థపై శిక్షణ ఇచ్చారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్య సంరక్షణ, విద్య, పోషకాహార సేవలను అందించడంలో నైపుణ్యాలను పెంపొందించడానికి తీసుకోవల్సిన చర్యల గురించి సీడీపీఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లలితమ్మ కృష్ణకుమారి లక్ష్మి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర సాధన విజయానికి సోపానం

**టీ మీడియా, సెప్టెంబర్ 16, పినపాక ప్రతినిధి:** మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ లోని భద్రాద్రి స్టేడియంలో డబ్ల్యు పి ఎస్ %డ% జి ఏ ఆధ్వర్యంలో 2025-26 సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు ఏరియా లెవెల్ క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృడత్వాన్ని కలిగిస్తాయని, క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపే క్రీడాకారులకు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిపెడతా యని అన్నారు. మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు అనేక రీజినల్ కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడి మణుగూరు ఏరియాకు ఎంతో గుర్తింపు దక్కిందని గుర్తు చేశారు . మణుగూరు ఏరియా ఉద్యోగ క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ సింగరేణి స్థాయిలోనే కాకుండా కోల్ ఇండియా స్థాయిలో విజేతలుగా నిలిచి మణుగూరు ఏరియాకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ మధన్ నాయక్ , డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , గౌరవ కార్యదర్శి %డ% సీనియర్ పర్సనల్ అధికారి డి.నరేష్ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ డి. జాన్ వెస్లీ , స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ %డ% ఈ.పి. ఫిట్టర్ సి హెచ్. వెంకటేశ్వర రావు,ఉద్యోగ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**టీ మీడియా, సెప్టెంబర్ 16, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం మాణిక్యారం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు కోవెల లక్ష్మీనర్సింహ ఆచార్యులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకున్నారు. అయనను మంగళవారం హెచ్ఎం కే.కిషన్ ఆధ్వర్యంలో మాణిక్యారం స్కూల్లో ఘనంగా సన్మానించారు. కోవెల లక్ష్మీనర్సింహచార్యులు తెలుగు భోధనలో చూపిన వినూత్న ఒరవడి, అంకిత భావం మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని హెచ్ఎం కిషన్ అన్నారు.

## ముదిగొండ సమస్యలపై అఖిలపక్షం

**టీ మీడియా, సెప్టెంబర్ 16, ముదిగొండ :** సమావేశానికి హాజరైన ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి మాట్లాడుతు నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అంటే అది కేవలం భట్టి చొరవే, మండలాల్లో వంద పడకలు, 50 పడకల హాస్పటల్ నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే కేవలం భట్టి . ప్రతి గ్రామాన్ని కలుపుతూ లింక్ రోడ్ల నిర్మాణం భట్టి వల్లే సాధ్యం. పేదవారి సొంత ఇంటి కళ నెరవేరుతుందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే. ఖమ్మం తో పాటు దీటుగా మధురను అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క, గారే. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని తట్టుకోలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులకు యూరియా గురించి మాట్లాడే అర్హత లేదు.

## బంగారు గొలుసు కోల్పోయిన మహిళ

**టీ మీడియా, సెప్టెంబర్ 16,కొత్తగూడెం :** అనారోగ్యంతో సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బంధువులను చూసేందుకు మంగళవారం ఉదయం కొత్తగూడెం పట్టణం సన్యాసి బస్తీకి చెందిన భీమవరపు స్రవంతి తన భర్తతో కలిసి వచ్చింది. బంధువులను పరామర్శించి బయటకు వచ్చిన క్రమంలో తన మెడలోని బంగారు గొలుసు (తులం) లేకపోవడంతో ఆందోళన చెందింది. వెంటనే గొలుసు పోగొట్టుకున్నానని తెలుసుకుని, ఆస్పత్రి క్యాజువాలిటీ ఆవరణలో తన భర్తతో కలిసి మొత్తం వెతికింది. మొత్తం వెతికినప్పటికీ గొలుసు మాత్రం కనపడలేదు. దీంతో వెంటనే ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది.అనంతరం మళ్లీ సింగరేణి ఆస్పత్రికి వచ్చి ఆస్పత్రిలోని వైద్యులకు విషయం చెప్పి సీసీ ఫుటేజ్ పరిశీలించాలని వేడుకోగా వైద్యులు మాత్రం తాపీగా సీసీ కెమెరాలు పని చేయడం లేదని జవాబు చెప్పారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కెమెరాలు పని చేయకపోవడంపై బాధితురాలు అసహనం వ్యక్తం చేసింది. సీసీ కెమెరాలు పనిచేస్తే గొలుసు ఎక్కడ పోయిందో తెలుసుకునే అవకాశం ఉండేదని బాధితురాలు స్రవంతి తన ఆవేదనను వెలిబుచ్చింది.



## నాయి బ్రాహ్మణ వృత్తిదారుల దినోత్సవం

**టీ మీడియా, సెప్టెంబర్ 16,పినపాక ప్రతినిధి:** వరల్డ్ బార్బర్స్ డే సందర్భంగా అశ్వాపురం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ మరియు అశ్వాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురం మెయిన్ రోడ్ లోని మమత బ్రదర్స్ ఎయిర్ సెలూన్ వద్ద మండల అధ్యక్షుడు మాడుగుల సమ్మయ్య నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి , జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, సమాజానికి నాయి బ్రాహ్మణులు అనాదిగా వివిధ రకాలుగా చేస్తున్నటువంటి సేవలను సమాజం గుర్తించుకోవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాలలో కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణ వృత్తి లోకి ప్రవేశించి కులవృత్తిపై ఆధారపడి జీవించే నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి మా కులవృత్తిని మా కులస్థులే చేసుకునే విధంగా పేటెంట్ హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తోగ్గూడెం సమ్మక్క సారలమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించి సామూహిక వనభోజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య ,జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు అరసవెల్లి వెంకటప్పయ్య, దడిగల కొండయ్య, పట్టణ టౌన్ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు లింగంపల్లి నాగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షులు నంద్యాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ, మరియు మండలంలోని వివిధ గ్రామాల నాయి బ్రాహ్మణులు మహిళలు పాల్గొన్నారు.

## పోక్సో కోర్టు సంచలన తీర్పు..

**కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఉషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.**



## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**టీ మీడియా, సెప్టెంబర్ 16, పినపాక ప్రతినిధి:** అశ్వాపురం మండల పరిధిలోనినెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అప్పు శంకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అశ్వాపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బట్ట నాగేశ్వరావు మాట్లాడుతూ, పిల్లలకు క్రమశిక్షణ విలువలు మరియు నాణ్యమైన విద్యను అందిస్తూ భావిభారత పౌరులుగా తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే నన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ , కటిబోయిన కొండయ్య , ఇర్పా వెంకటేశ్వర్లు , కొమరం రమేష్ , కోర్స మల్లయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఇంటూరి శేఖర్ కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**టీ మీడియా ,సెప్టెంబర్ 16 , ఖమ్మం:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శేఖర్‌ను ఫోన్‌లో పరామర్శించినారు. వారి మాతృమూర్తి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ఓదార్చినారు. నామ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలోని శేఖర్ స్వగృహానికి బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు వెళ్లి భద్రమ్మ గారి పార్థివదేహానికి పూలు వేసి నివాళులర్పించారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**19న చలో గిరిజన సంక్షేమ కమిషనరేట్**

**టీ మీడియా, సెప్టెంబర్ 16, సింగరేణి (కారేపల్లి):** గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్ విమర్శించారు. మంగళవారం కారేపల్లి లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలపై తాత్సర్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రులకు, గిరిజన సంక్షేమ శాఖా కమీషనర్ కార్యాలయంలో విన్నవించినా ఎలాంటి స్పందన లేక పోవటం విచారకరమన్నారు. దీంతో పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం అవుతాయని యూటీఎఫ్ బావిస్తుందన్నారు. దానిలో భాగంగా ఈనెల 19న గిరిజన సంక్షేమ శాఖ కమీషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే ఆందోళనలు మరింత ఉదఅతం చేస్తామని అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు బానోత్ సూర్య, ఫణికుమార్, నాగలక్ష్మి, నాగేశ్వరరావు, రామారావు, శివకోటి, రామకృష్ణ, సోమయ్య చారి, నరేంద్ర, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## కాపీకి పాల్పడితే ఉపేక్షించేది లేదు

**-కెయు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్**



**ఖమ్మం :** పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడితే ఉపేక్షించేది లేదని.. చర్యలు తప్పవని కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కాట్ల రాజేందర్ అన్నారు మంగళవారం నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ డి ఎల్ సి దూరవిద్య డిగ్రీ పరీక్ష కేంద్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాపీయింగ్ కు తావులేకుండా సిబ్బంది, అధ్యాపకులు సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయన వెంట అదనపు పరీక్షల నిర్వహణ అధికారి ప్రొఫెసర్ ఎస్ నరసింహచారి, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ (సిడిసి) డీన్ ప్రొఫెసర్ పి. వరలక్ష్మి, కేయూ క్యాంపస్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి అమరవేణి, ఏ ఆర్ కోల శంకర్, పీజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, ఎకనామిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం శ్యాంబాబు ఉన్నారు.

## ఉసిరికాయలపల్లి సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే

**జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**

**టీ మీడియా, సెప్టెంబర్ 16,సింగరేణి(కారేపల్లి):** పల్లెలో పారిశుధ్యం లోపించిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) వైరా డివిజన్ సభ్యులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో సీపీఐ(ఎం) సర్వే నిర్వహించింది. బురద మయంగా మారిన అంతర్గత రహదారులతో అవస్థలు పడుతున్నారని, సైడ్ డ్రైనేజీలు లేక రోడ్లపైనే నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. దసరా వస్తున్న సందర్భంగా లక్షలాది మంది కోటమైసమ్మ జాతరకు వస్తారని, ఆ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టటానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారిచేయాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, జాతరకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని, కోటమైసమ్మ ఆర్చీ నుండి సీతారాంపురం వరకు రోడ్డు ఇరువైపుల తుప్పలు, చెట్లు తొలగించాలని కోరుతూ కార్యదర్శి బీ.నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సర్వేకు బీఆర్ఎస్ గ్రామశాఖ సంఘీభావం ప్రకటించి సర్వేలో పాల్గన్నారు. ఈకార్యక్రమంలో దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, పచ్చిపాల నరసయ్య, బానోత్ నాగేంద్రబాబు, టిఆర్ఎస్ నాయకులు జాల సాంబ, బోడ వీరాలాల్, పృధ్వి, బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**-ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గం**

**- డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి**

**టీ మీడియా, సెప్టెంబర్ 16,ఖమ్మం:** ఆర్టీసీ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్మికవర్గ ఐక్యతా పోరాటమే ఏకైక మార్గమని,భద్రాచలం డిపో కార్మికులు సాధించిన విజయం కార్మికవర్గ ఐక్యతకు విజయం సాధించడానికి నిదర్శనమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొ న్నారు.

మంగళవారం ఉదయం ఖమ్మం లోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద గుర్రం రామారావు అధ్యక్షతన ఏర్పాటైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లం శెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ, ఆర్టీసీలో ఎస్డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావం తర్వాతనే ఐక్య పోరాటాల ఒరవడి ప్రారంభమైందని,ఐక్య పోరాటాల ద్వారానే అనేక విజయాలు ఆర్టీసీ కార్మికులు సాధించుకున్నారని పేర్కొన్నారు.భద్రాచలం డిపోలో కార్మికులు అపూర్వ ఐక్యత కనబరిచి పోరాడి తమ సమస్యలు పరిష్కరించుకున్నారని,వారి పోరాటానికి జేజేలు పలుకుతున్నామన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భద్రాచలం కార్మికులకు అండగా రీజియన్ స్థాయి జేఏసీ ఏర్పాటు కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కృషి చేసిందని,భద్రాచలం సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎర్రబ్యాడ్జీలు ధరించి ఆందోళన మరియు రీజనల్ మేనేజర్ గారికి మెమోరాండం ఇవ్వడం లాంటి కార్యక్రమాలు రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి)గా ని ం ్వ ఎ ి ా ం చ ా ం ని తెలిపారు.రాష్ట్రస్థాయిలోనూ భద్రాచలం సమస్య వెళు తున్న క్రమంలో యాజమాన్యం స్పందించి సమస్యలు పురస్కరించటం అభినందనీయం అన్నారు. గతానికి భిన్నంగా భద్రాచలంలో రెండు రోజుల మస్టర్ డ్యూటీలను మూడు రోజులకు మార్చడం వారు పోరాడిన ఎనిమిది రోజుల కాలాన్ని సెలవుగా పరిగణించడం కార్మిక వర్గం సాధించిన గొప్ప విజయం అన్నారు.ఈ పోరాటంలో భాగస్వాములైన డ్రైవర్ సోదరులందరికీ,వారి పోరాటానికి మద్దతు ఇచ్చిన కార్మిక ప్రజా సంఘాలకు అదేవిధంగా సానుకూలంగా స్పందించి పరిష్కరించిన రీజనల్ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, తోకలు బాబు,దండా కృష్ణమూర్తి,రంగా రామారావు, పొగాకు



వెంకటకృష్ణ,కందికొండ నాగేశ్వరరావు తదితరులు కేక్ కట్ చేసి పంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ రీజియన్ ఉపాధ్యక్షులు హెచ్.బసవయ్య,ప్రచార కార్యదర్శి తోకల బాబు,రీజియన్ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)జి. బాబు,ఆర్ .ఈ.వి.కుమార్,కోటి,వేణు,అయోధ్య,ఎ.శ్రీనివాస్,మారుతి, సురేష్,కెఎన్ చారి,సరిత,రామలక్ష్మి, షేక్ బాషా,యండి పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు

పట్టణ అభివృద్ధికి అంతరాయం కలిగించకుండా ఇవి దోహదపడతాయి. గ్రీన్?ఫీల్డ్? హైవేలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేందుకు రవాణాను సులభతరం చేయడంతో ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తాయని అధికారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## మహిళలకు సన్మానం చేసిన కార్పొరేటర్ మడూరి ప్రసాద్

**టీ మీడియా, సెప్టెంబర్ 16,ఖమ్మం :**
నగరంలోని స్థానిక 39.వ డివిజన్ లో నివాసం ఉంటున్న ఊరుకొండ చంద్రిక, బలుసు లక్ష్మి అనే మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు మేరకు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించారు.. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇరువురి మహిళలకు సన్మానం మహొూత్సవం లో జిల్లా అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీద వినతి పత్రాన్ని అందజేశారు.. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా పదవి పొందిన డివిజన్ మహిళలకు కార్పొరేటర్ మడూరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇరువురి మహిళలకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇంచార్జ్ మడూరి సైదారావు, డివిజన్ అధ్యక్షులు జానిమియా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వసీం, బలుసు నాగేశ్వరరావు, చిలికోడు శ్రీనివాసరావు, ఘని,రచ్చ రామారావు,డివిజన్ మహిళా నాయకులు మాస బత్తిని గౌరీ లక్ష్మి, కళ్యాణి, మరియు డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## పోషణ అభ్యాన్ కార్యక్రమాలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 16 ,కొణిజర్ల :**
మండల కేంద్రంలో నీ రైతు వేదిక లో పోషణ భీ పడాయు భీ మీద మూడు రోజుల సి.హెచ్.కమలప్రియ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.హెచ్.కమలప్రియ మాట్లాడుతూ మూడు రోజులు శిక్షణలో మొదటి రోజు పడాయి మీద రెండవ రోజు పోషణ మీద మూడవరోజు పోషణ భీ పడాయి భీ మీద శిక్షణ ఇస్తారని.ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా బాల్యారంభ దశ, అభివృద్ధి మైలురాళ్లు మొదలైన విషయాల మీద అంగన్వాడీ టీచర్లకు శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డి. రాజ్యలక్ష్మి, కె.జ్యోతి, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కి భారీ షాక్

**టీ మీడియా, సెప్టెంబర్ 16, ముదిగొండ :**
ముదిగొండ మండలంలో వార్ వన్ సైడ్ మరి కొద్ది రోజుల్లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనన్న మండల నాయకత్వం. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మంగళవారంన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణిలిమల్లు నందిని విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసిన ముదిగొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ మీగడ శ్రీనివాస్ యాదవ్, మాజీ మండలం కమిటీ సభ్యులు వీరనారాయణ , వీరితో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కరివేద సుధాకర్ పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో

వచ్చి ఢీకొన్న సంఘటన మరువకముందే మంగళవారం శ్రీనివాస్ ప్రమాదానికి గురయ్యాడు. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరగడం పరిపాటిగా మారింది. కానీ అధికారులు మాత్రం పట్టింపులేని విధంగా ఉంటున్నారు. వేగ నియంత్రణ కోసం గతంలో డ్రమ్ములను ఏర్పాటు చేశారు. అవి పాడైపోయిన తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేగం నియంత్రణ డ్రమ్ములను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.